ముస్లింల భారీ ర్యాలీ

● వక్ఫ్ బోర్డు చట్ట సవరణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని శుక్రవారం ప్రార్థనల అనంతరం సనత్‌నగర్‌లో ముస్లింలు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సలీంఖాన్ ఆధ్వర్యంలో పెద్ద మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ రోడ్డులోని కూబా మసీదు మీదుగా సనత్‌నగర్ ప్రధాన రహదారి, డీమార్ట్ మీదుగా బస్టాండ్ వరకు సాగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణలను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. నల్ల చట్టాలపై నిరసన వ్యక్తం చేశారు.



సనత్‌నగర్‌లో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు, సలీంఖాన్ తదితరులు



స్టేడియం ఎలివేషన్‌లో ఊడిపోయిన అట్టలు



స్టేడియం వెనుక భాగంలో పలిగిన అద్దాల స్థానంలో అమర్చిన ప్లై వుడ్

‘స్టేడియం’.. సమస్యలతో సతమతం

కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం హైదరాబాద్‌కు తలమానికంగా ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల నిర్వహణకు వేదికైంది. ఎందరో నైపుణ్యం కలిగిన ప్రముఖ క్రీడాకారులు ఇక్కడ నిర్వహించిన పోటీల్లో సత్తాచాటారు. అంతేగాక రోలర్, స్కేటింగ్‌లో ఖ్యాతి గడించింది. ఈ క్రీడల్లో దేశం తరుపున పలువురు ప్రాతినిధ్యం వహించారు కూడా. 100 మీటర్ల ఫ్లాట్ ట్రాక్ దీనిసొంతం. అంతటి ఖ్యాతి ఉన్న ఈ స్టేడియం ప్రస్తుతం సమస్యలతో సతమతమవుతున్నది. నిధులు వెచ్చిస్తున్నా ఇవి పరిష్కారం కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఆ మేరకు కథనం..

- ఎలివేషన్ నిర్వహణ అధ్వానం
- పగిలిన రేకులు.. వర్షం వస్తే నీరు లోపలకు..
- స్కేటింగ్ మైదానంలో ఛిద్రమైన గచ్చు
- క్రీడాకారులకు తప్పని తిప్పలు
- ఇండోర్ బయట.. లోపల స్తంభాలకు వేలాడుతున్న తీగలు
- భయాందోళనలో ఆటగాళ్లు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహణలో ఉన్న యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం 2002 నిర్మించారు. ఇప్పుడు ఇందులో అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. స్టేడియానికి ముందు భాగంలో ఉన్న ఎలివేషన్‌లోని అట్ట ముక్కలు ఊడి పోయాయి. ఇప్పుడివి అందవిహీనంగా కనిపిస్తున్నాయి. స్టేడియం పైన ఉన్న రేకులు పలిగిపోయాయి. తద్వారా రంధ్రాల నుంచి వర్షపు నీరు కిందకు కారుతోంది. హాల్ లోపల బకెట్ ఏర్పాటు చేసి నీరు పట్టిన సందర్భాలు కోకొల్లాలు. పురుషుల మూత్రశాలల సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇవి దుర్వాసన వెదజల్లుతున్నాయి. మహిళల మరుగుదొడ్లలో వాష్ బేసిన్‌లు పలిగిపోయాయి. స్టేడియానికి వెనుక వైపు భాగంలో ఏసీ రేకుల బాక్స్‌లో రేకులు ఊడిపోయాయి. స్టేడియం అద్దాలు పలుచోట్ల పగిలి పోగా ఈ స్థానంలో ప్లై వుడ్ అమర్చిన దుస్థితి. స్కేటింగ్ మైదానంలో సిమెంట్ గచ్చు ఛిద్రమైంది. క్రీడాకారులు తిరగడానికి ఇబ్బందికరంగా మారింది. స్టేడియం లోపల ఉన్న కరెంట్ స్తంభాలకు విద్యుత్ వైర్‌లు వేలాడుతున్నాయి. ఇలా అనేక సమస్యలతో ‘ఇండోర్’ కూనరిల్లుతోంది. క్రీడలు, స్టేడియం నిర్వహణ కోసం కోట్లలో నిధులు ఖర్చు చేస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. స్టేడియం లోపల చుట్టుపక్కల వీధి కుక్కలు సంచారం ఎక్కువైంది. ఈ స్టేడియానికి వచ్చే క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని క్రీడాకారులు కోరుతున్నారు.



మూత్రశాలల పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

రాహుల్‌పై ఈడీ కేసు తగదు

● కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్



పంజాగుట్ట, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఈడీ కేసు పెట్టడం అక్రమం, దుర్మార్గమని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతా మోహన్ అన్నారు. ఢిల్లీలో ఓ న్యాయమూర్తి ఇంట్లో 500 నోట్ల కట్టలు కనిపిస్తే ఈడీ, సీబీఐ ఇప్పటికీ ఏం చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీల పరిస్థితి బాగా లేదన్నారు. ఆంధ్రలో.. పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు వస్తునాయని, కాని యాక్సిడెంట్‌గా చిత్రీకరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలనలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో 500 కోట్ల రూపాయలు డబ్బు దొరికిందని, ఇది ఎలా వచ్చింది? ఎవరిచ్చారన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. జడ్జి ఇంట్లోకి అంత డబ్బు ఎలా వచ్చింది? ఈ విషయంపై దేశ ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఒకప్పుడు అంటరానితనం భయంకరంగా ఉండేదన్నారు. కొంత వరకు గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్ కృషితో కాంగ్రెస్ తగ్గించిందన్నారు. సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

పంజాగుట్ట, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జిల్లాల ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు, యాదవ సొసైటీల సమావేశం జరిగింది. అన్ని సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పడి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి సుందబోయిన ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలను బలోపేతం చేయాల్సి ఉండగా, వాటిని నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. ఈ సంఘాల ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలన్నారు. ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు మంత్రి లేరన్నారు. త్వరలోనే జిల్లాలలో పర్యటిస్తామని, మండల, జిల్లా కమిటీలు వేసి, రాష్ట్ర కమిటీలను ఎన్నుకుంటామని తెలిపారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి యాదవ్, వాసు కే యాదవ్, గంగాధర్ యాదవ్, గట్టయ్య యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

అడహక్ కమిటీ ఇదే..

అధ్యక్షుడిగా సుధాకర్ యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్, ముఖ్య సలహాదారుగా డి.బక్కన్న యాదవ్, కోశాధికారిగా రాజేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా తిరుపతి యాదవ్, శ్రీకాంత్ యాదవ్, మల్లేష్ యాదవ్, సంయుక్త కార్యదర్శిగా సైదులు యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మహేష్ యాదవ్, పబ్లిసిటీ కార్యదర్శిగా ప్రశాంత్ యాదవ్ తదితరులు ఎన్నికయ్యారు.

ఉత్సాహంగా ‘రన్ ఫర్ జీసస్’



బంజారాహిల్స్: మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేష్



బోరబండ: ర్యాలీకి స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

బోరబండ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): గుడ్ ఫ్రైడే సందర్భంగా శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. జూబ్లీ హిల్స్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద నుంచి ప్రారంభమై కృష్ణానగర్, యూసుఫ్ గూడ, రహ్మత్ నగర్, కార్మిక నగర్, బోరబండ బస్టాపు, మోతీనగర్ జీటీఎస్ కాలనీ మీదుగా కృష్ణకాంత్ పార్క్ వరకు కొనసాగింది. కీర్తనలు ఆలపిస్తూ, ప్రార్థన చేస్తూ ర్యాలీ జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి అరుణ బహుగుణ విచ్చేసి ర్యాలీ ప్రారంభించారు. రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ర్యాలీకి స్వాగతం పలికి నీటిసీసాలను అందజేశారు. కృష్ణకాంత్ పార్క్ దగ్గర వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదిప్యరావు స్వాగతం పలికారు. కార్యక్రమంలో జేసీఎఫ్ అధ్యక్షుడు కె.విద్యాసాగర్, ఏసురాజు, ఎన్. విజయకుమార్, రాకేష్, విలియం, జీవన్, డేవిడ్, మలాకి, కృపాసన్నిధి పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

బంజారాహిల్స్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఏసు క్రీస్తు తన బోధనలతో లోకానికి శాంతి మార్గాన్ని చూపించారని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఫిలింనగర్‌లో రన్ ఫర్ జీసస్ ర్యాలీ జరిగింది. దీనికి కార్పొరేటర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు అనుసరించిన మార్గాన్ని ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫౌండర్ జనరల్ సెక్రటరీ జీవన్, ప్రెసిడెంట్ జార్జ్ విలియం, జనరల్ సెక్రటరీ రాయల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తోటి ఉద్యోగి వేధింపులు

● యువతి ఆత్మహత్యాయత్నం

బంజారాహిల్స్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తోటి ఉద్యోగి వేధింపులు, కించపరిచేలా వ్యవహరిస్తున్నాడని మనస్తాపానికి గురైన యువతి ఓ భవనం ఎక్కి ఆత్మహత్యాయత్నానికి యత్నించింది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1లోని ఏఐజీ ఆసుపత్రిలో నాదర్‌గుల్‌కు చెందిన యువతి హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్. ఇదే ఆసుపత్రిలో ఎలక్ట్రికల్ విభాగం పనిచేసే రమేష్ వేధిస్తున్నాడు. శనివారం కూడా ఆమెను కించ పరిచేలా మాట్లాడాడు. తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఆసుపత్రి భవనం పైకి ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించింది. సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. ఆ మేరకు మేనేజర్ సతీష్, ఇక్కడికి చేరుకున్న పోలీసులు నచ్చజెప్పి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. దీంతో ఆమె కిందికి దిగొచ్చింది. కౌన్సెలింగ్ ఇచ్చారు.

గ్రీన్‌ల్యాండ్ చౌరస్తాలో యముడు, చిత్రగుప్తుడు

● రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

పంజాగుట్ట, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహదారులకు యముడు, చిత్రగుప్తుడు వేషధారణలో సిబ్బంది అవగాహన కల్పించారు. నగర పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సిబ్బంది, నిప్పాన్ ఎక్స్ ప్రెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది శనివారం గ్రీన్ ల్యాండ్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదాలు, నివారణపై ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్‌తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరిగి ప్రాణాలు ఎలా కోల్పోతున్నారనే విషయాన్ని స్పష్టంగా తెలిపారు. ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరీ బాధ్యత అని చెప్పారు. చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో టీటీఐ ఏసీపీ వెంకటేశ్వర్లు, పంజాగుట్ట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బోస్ కిరణ్, ఎస్సై భూమేశ్వర్, నిప్పాన్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధులు సుధీర్ నాయర్, కలిమిఅలీ, ప్రియాంక, సుధాకర్, అనిల్, టీటీఐ సిబ్బంది పాల్గొన్నారు.



వాహనదారుడికి కౌన్సెలింగ్ ఇస్తున్న యముడు, చిత్రగుప్తుడి వేషధారణలో సిబ్బంది

మర్యాదపూర్వక కలయిక



తెలంగాణ భవన్‌లో పార్టీ సమావేశం శనివారం జరుగగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ ఎలిగల మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను ఆప్యాయంగా కేటీఆర్ పలకరించారు.

\- బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి)

మహిళలు, చిన్నారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

పంజాగుట్ట, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): మహిళలు, చిన్నారుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. శనివారం ఖైరతాబాద్ డివిజన్ రామకృష్ణానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణా పక్షం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు, ఆరు నెలలు నిండిన శిశువులకు అన్నప్రాసన చేశారు. అనంతరం పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి వారికి ఆమె తెలిపారు.

రోడ్డుకు అడ్డంగా చెట్టుకొమ్మ.. తొలగించేదెప్పుడమ్మా..



ప్రకాశ్‌నగర్ ప్రధాన రహదారిలో..

నగరంలో శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన వర్షానికి పలు చోట్ల భారీ చెట్లు నేలకూలాయి. అయితే బేగంపేట ప్రధాన రహదారిలోని ప్రకాశ్‌నగర్ రోడ్డులో పెద్ద చెట్టు కొమ్మ విరిగి రోడ్డుపై పడింది. శనివారం సాయంత్రం వరకు కూడా తొలగించక పోవడంతో ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే శాఖాధికారులు తొలగించాలని కోరుతున్నారు.

\- బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి)

ఘనంగా శంకేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠ

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): శంకేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. అమీర్‌పేటలోని గురుగోవింద్ ప్లే గ్రౌండ్‌లో జైన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ హాజరయ్యారు. మన జీవన విధానంలో ఆధ్యాత్మికత ఎంతో అవసరమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సంఘం ప్రతినిధులకు సూచించారు. శంకేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జైన సంఘం సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

తీర్థక్షేత్ర ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మణిదీప్



మణిదీప్

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుందన్ బాగ్‌కు చెందిన మణిదీప్ నియమితులయ్యారు. శనివారం మెయిల్ ద్వారా నియామక పత్రాన్ని అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర అధ్యక్షుడు మహంతి నిత్య గోపాల్ దాస్ మహరాజ్ పంపించారు. అనంతరం కుందన్‌బాగ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మణిదీప్ మాట్లాడుతూ అయోధ్య రాముడికి సేవ చేయడం తనభాగ్యమన్నారు. జూన్ 1 నుంచి 10 వరకు జరిగే శ్రీరామ శోభాయాత్ర, పట్టాభిషేకం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు. అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సేవలు అందజేస్తోంది.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు లాజిస్టిక్‌కు చెందిన సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్, వేర్ హౌసింగ్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మాట్ అకాడమీ కో-ఆర్డినేటర్ దీప్తి శనివారం తెలిపారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో 18 నుంచి 35 ఏళ్ల వయసు గల వారు అర్హులని పేర్కొన్నారు. ఇంటర్, డిప్లమో, ఐటీఐ, ఏదైనా గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు ఎర్రగడ్డ రైతుబజార్ ఎదురుగా ఉన్న సెయింట్ థెరిస్సా చర్చి కాంపౌండ్ ఆవరణలోని టెక్ మహేంద్రా స్మార్ట్ అకాడమీ కార్యాలయంలో లేదా 7337332608 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

న్యాయం కోసం పోరాడాలి

● విశ్రాంత డీజీపీ అరుణ



మాట్లాడుతున్న అరుణ బహుగుణ

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ న్యాయం కోసం పోరాడాలని రిటైర్డ్ డీజీపీ అరుణ బహుగుణ అన్నారు. అనంత లా కాలేజీ ఆధ్వర్యంలో ఆనందోత్సవం కార్యక్రమాన్ని సనత్‌నగర్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. అందరూ న్యాయం కోసం పోరాడాలన్నారు. న్యాయ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఎంపీ చంద్రమతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో న్యాయ వ్యవస్థ చాలా కీలక పాత్ర పోషించనుందన్నారు. మంచి న్యాయవాదులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రవి అనంత తదితరులు పాల్గొన్నారు.



సుదర్శన హోమం పూజలో ఎమ్మెల్యే శ్రీ గణేష్, చైర్మన్ అల్లాడి గౌరిశంకర్, కమిటీ సభ్యులు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే శ్రీ గణేష్

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక చింతన తోడ్పడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. శనివారం రెజిమెంటల్‌బజార్‌లోని పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రి స్వామి దేవాలయంలో నూతన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సుదర్శన హోమం పూజలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన ఒక భాగంగా చేసుకోవాలని, తద్వారా మానసిక ఆనందం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ అల్లాడి గౌరిశంకర్, సభ్యులు నందికంటి రవి, కీర్తి వీరేష్, కే.శ్రీనివాస్, పరమేశ్వరి, రాజగోపాలచార్యులు, ఈవో సత్యనారాయణ, బాబురావు ముదిరాజ్, ఆర్డీ నగేష్ యాదవ్, రేపాల వేంకటేశ్వర్లు, చిర్రబోయిన వైష్ణవి, సంతోష్ యాదవ్, బద్రినాధ్ యాదవ్, వెంకట్‌రావు, అల్లం రాజు, బాబురావు దుద్దెడ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలపై సర్వత్రా నిరసన

సికింద్రాబాద్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. జైబాపూ, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం కార్ఖానా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందుతున్నారని పేర్కొన్నారు. అలాగే స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆహ్వాన పత్రిక

సీతాఫల్‌మండి మధురానగర్‌కాలనీలో బంగారు మైసమ్మ ఆలయంలో ఈ నెల 23వ తేదీన జరిగే ఆలయ తొమ్మిదో వార్షికోత్సవంలో పాల్గొనాలని శనివారం సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, జగదీశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, శైలేందర్ తదితరులు

- (బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)

నిరుద్యోగులకు శిక్షణ, ఉద్యోగం

చిలకలగూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అప్పాటెక్ మహేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నాలుగు నెలల పాటు శిక్షణ అందజేసి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు హబ్సిగూడ సెంటర్ సమన్వయకర్త పురుషోత్తం గోపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 20-27 ఏళ్ల వయసు గల బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీఫార్మా, ఎంఫార్మా, బీకాం, ఎంకాం విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెడికల్ కోడింగ్‌లో(మెడికల్ టెర్మినాలజీ, హ్యూమన్ అనాటమీ, ఫిజియాలజీ, ఐసీడీ-10, సీపీటీ, హెచ్‌పీటీసీ, ఆర్సీఎం)బిల్లింగ్ టెర్మినాలజీ, ఎమ్మెస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, ఇంగ్లీష్ టైపింగ్, కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఇంటర్వ్యూలలో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆసక్తి గల వారు 915499 0132, 9154990131 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

క్రైమ్ సమాచారం

పార్కింగ్ వివాదం.. డాక్టర్‌పై దాడి



దాడిలో గాయపడ్డ పవన్‌కుమార్‌శర్మ

బౌద్ధనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కారు పార్కింగ్ విషయంలో తలెత్తిన వివాదంలో కొందరు వ్యక్తులు డాక్టర్‌పై దాడిచేసిన గాయపర్చిన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుడు వివరాల ప్రకారం గుంటూరుకు చెందిన పవన్‌కుమార్‌శర్మ(29) కర్నాటకలో ఎంబీబీఎస్, ఆంధ్రప్రదేశ్ కుప్పంలో ఎండీ పూర్తి చేశాడు. డాక్టర్ మెడిసన్(డీఎం) ప్రిపరేషన్ కోసం పద్మారావునగర్‌లో ఓ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఈ నెల 18న సాయంత్రం నాలుగు గంటల సమయంలో కారును పార్కింగ్ చేసేందుకు గాంధీ ఆస్పత్రి ఎదురుగా ఉన్న డీసీఎం అడ్డాకు వద్దకు వచ్చాడు. ఇది డీసీఎం అడ్డాని, ఇక్కడ డీసీఎం వాహనాలే పార్కింగ్ చేయాలని, కారు పార్కింగ్ చేయవద్దని అడ్డా మీద ఉన్న వ్యక్తులు గొడవ పడ్డారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సుమారు ఎనిమిదిమంది డాక్టర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకున్నామని, అడ్డా వద్ద కొంతమంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ అనుదీప్ తెలిపారు.

గంజాయి మత్తులో యువకుడిపై దాడి

బౌద్ధనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో కొంతమంది యువకులు ఓ యువకునిపై దాడిచేసిన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు వివరాల ప్రకారం మెట్టుగూడకు చెందిన కొంతమంది యువకులు మద్యం, గంజాయికి అలవాటుపడ్డారు. రాత్రి సమయాల్లో అటుగా వచ్చే వారిపై గంజాయి మత్తులో అకారణంగా దాడులకు పాల్పడుతూ వారి వద్ద విలువైన వస్తువులను గుంజుకుంటున్నారు. శుక్రవారం రాత్రి ఓ యువకునిపై దాడికి పాల్పడగా ఆ యువకుడు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దాడి సంఘటన తమ దృష్టికి వచ్చిందని, బాధితుడు ఫిర్యాదు అందలేదని, ఇటువంటి ఘటన పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

మారేడుపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఇంటిలో ఉన్న ఓ వృద్ధురాలిని మాటలతో మభ్యపెట్టి మెడలోని ఐదు తులాల బంగారు గొలుసు బలవంతగా లాక్కెళ్లిన సంఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై లక్ష్మీనారాయణ వివరాల ప్రకారం ఓల్డ్ బీపీఎల్ కాలనీలో నివాసం ఉంటున్న బాలమణి(65) తమ ఇంటి షట్టర్ ఖాళీ ఉండడంతో టూలెట్ బోర్డు పెట్టింది. గుర్తు తెలియని 35 సంవత్సరాల వయసు గల ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో వచ్చాడు. ఖాళీగా ఉన్న షట్టర్ ఎంతకు అద్దెకు ఇస్తారు అంటూ.. మాటలతో మభ్యపెట్టి 20 నిమిషాల పాటు ఆమెతో మాట్లాడుతూ కూర్చున్నాడు. తాగడానికి మంచినీళ్లు అడిగితే ఆమె మంచినీరు తీసుకురావడానికి వెళుతుండగా వెనుక నుంచి వెళ్లి మెడలోని బంగారు గొలుసు బలవంతంగా లాక్కెళ్లాడు. ఫిర్యాదు అందుకున్న మారేడుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



అడ్డగుట్ట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఫుట్‌పాత్‌పై అపస్మారక స్థితిలో పడి ఉన్న ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మాధవి వివరాల ప్రకారం సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాండు వద్ద గుర్తుతెలియని 38 ఏళ్ల వ్యక్తి మార్చి నెల 29న అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికుల సమాచారం మేరకు గోపాలపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ వ్యక్తిని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించగా 21 రోజుల పాటు చికిత్స పొందిన వ్యక్తి ఈ నెల 17న మృతి చెందాడని గాంధీ విచారణ కేంద్రం సిబ్బంది గోపాలపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. 18న గాంధీ ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం కోసం మార్చురీలో భద్రపరిచారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే 8712660209 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాలి



అన్నానగర్ నాలాలో చెత్త చెదారం

- పూడిక తీసిన రెండురోజులకే పూడుకుపోతున్న నాలాలు
- వర్షం పడితే ఇళ్లలోకి నీరు
- పట్టించుకోని అధికారులు

బౌద్ధనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలో ఉన్న నాలాల్లో చెత్తచెదారం విపరీతంగా పేరుకుపోతుంది. నాలాల్లో పూడిక తీసిన రెండు రోజులకే మరలా నాలాలు చెత్తచెదారంతో పూడిపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో నుంచి రివర్స్‌లో వర్షపునీరు ఇళ్లను ముంచెత్తాయి. నామమాత్రంగా పూడికతీత పనులు చేపట్టడంతో ఇలా జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నాలాల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తచెదారంతో దుర్వాసన రావటంతో పాటు దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాల బారిన పడుతున్నారని నాలాల వెంబడి నివసించేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో సీతాఫల్‌మండి డివిజన్ చిలకలగూడ భవానీనగర్, అన్నానగర్, శ్రీనివాసనగర్, మహ్మద్‌గూడ నుంచి బౌద్ధనగర్ డివిజన్‌లోని షాబాద్‌గూడ, పుల్లయ్యబావి, న్యూఅశోక్‌నగర్, ఎల్.నారాయణనగర్ ఈశ్వరిబాయినగర్, బౌద్ధనగర్ వరకు నాలాలు విస్తరించి ఉన్నాయి.



ఎల్.నారాయణనగర్ నాలాలో పూడికపోయిన చెత్తచెదారం

సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్‌లోని నాలాల్లో పూడికతీత పనులు చేపట్టడానికి లక్షల రూపాయలు నిధులను వెచ్చించినా ఫలితం లేకపోవటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ పాలన యంత్రాంగం సంవత్సరంలో మూడుసార్లు నాలాల్లో పూడికతీత పనులు మూడు పద్ధతుల్లో చేపట్టాలి. మొదటగా నాలాల్లో చెత్తను తొలగించి, రెండోసారి రాళ్లను తీసి, మూడోసారి నాలాల్లో అడుగులోతు మట్టిని బయటకు తీయాలి. ఇరవై రోజుల క్రితం పూడికతీత పనులు చేపట్టినా మరలా నాలాలు పూడుకుపోవటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు శ్రీనివాస్‌నగర్ వద్ద ప్రతి శుక్రవారం సంత జరుగుతుంది. సంత అవగానే వ్యాపారులు చెత్తను పక్కనే ఉన్న నాలాలో వేస్తున్నారని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలాల వెంబడి ఉన్న చిన్న దుకాణదారులు రాత్రులు వ్యర్థ పదార్థాలతోపాటు, ఇతర సామగ్రిని నాలాల్లో పడవేయటం వల్ల చెత్త పేరుకుపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు పలుమార్లు దుకాణదారులకు నోటీలిచ్చి జరిమానాలు విధించిన ఫలితం లేదు. ఎప్పటికప్పుడు నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఇళ్లలోకి వర్షపునీరు

భారీ వర్షాలు కురిసినప్పుడు నాలాల నుంచి రివర్స్‌లో వర్షపునీరు ఇళ్లలోకి చేరుతుంది. దీంతో చెత్తా చెదారమంతా బస్తీలను, ఇళ్లను ముంచెత్తుతోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో పాటు దోమలు విపరీతంగా వ్యాప్తి చెందటంతో అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి నాలాల్లో లోతును పెంచటం వలన కొద్దిపాటి సమస్యను పరిష్కారించవచ్చునని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కంచె వేసినా ఫలితం లేదు

నాలాల్లో చెత్త, వ్యర్థాలను వేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో అప్పటి మంత్రి, ప్రస్తుత సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ నాలుగు సంవత్సరాల క్రితం అధికారులు, కార్పొరేటర్లతో కలిసి నాలాలను పరిశీలించారు. నాలాల్లో చెత్త వేయకుండా ఇరువైపులా కంచెను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దానిని లెక్కచేయకుండా దుకాణదారులు, స్థానికులు ఇనుపకంచెను కట్‌చేసి నాలాల్లోకి చెత్తా చెదారాలను పడవేస్తున్నారు.

పూడికతీత పనులు చేపట్టాలి



బౌద్ధనగర్‌లోని ఎల్.నారాయణ నగర్, పుల్లయ్యబావి, న్యూఅశోక్‌నగర్‌ల్లో ఉన్న నాలాల్లో చెత్తచెదారం విపరీతం పేరుకుపోతోంది. అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించకోవటం లేదు. ఎప్పటికప్పుడు నాలాల్లో పూడికతీత చేపడితే సమస్యను కొద్దిగా నివారించవచ్చు. వర్షాలు కురిస్తే ఇళ్లలోకి చేరుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూడికతీత పనులపై దృష్టి సారించాలి.

- బొమ్మ నరేందర్, బౌద్ధనగర్

నాలాలు విస్తరిస్తేనే సమస్యకు పరిష్కారం



సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో ఉన్న నాలాల పరివాహక ప్రాంతాల్లో నివసించేవారు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు ఆరోజంతా జాగరం ఉండాల్సిన పరిస్థితి. దీంతో పాటు నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు దుర్వాసన వెదజల్లుతుండటంతో పిల్లలు, వృద్ధులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అధికారులు ఇప్పటికైన దృష్టి సారించాలి.

- మంద వెంకటస్వామి, అంబానగర్

యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

బోయినపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

బోయినపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను బీజేపీ రాజకీయ కక్ష్యతో ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. దీనికి నిరసనగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్‌రెడ్డి, కంటోన్మెంట్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి హైదర్, శుశాంత్ యాదవ్‌ల ఆధ్వర్యంలో శనివారం ఈడీ కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో నిరసనలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులను బషీర్‌బాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి అరెస్టయిన నాయకులను పరామర్శించి వారికి సంఘీభావం తెలియజేశారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. అనంతరం బోయినపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జక్కిడి శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అనేది కేవలం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బీజేపీ చేస్తున్న అక్రమ కేసులకు నిరసనగా మోడీ, అమిత్ షాల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్ చరణ్, శివనాథ్, నరేష్ గౌడ్, అజయ్, జాకీర్ షరీఫ్‌లతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ ప్రాంతాల కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్‌రెడ్డితో ఎండి హైదర్, శుశాంత్ యాదవ్

రోడ్డు పనులను పరిశీలించిన ఏఈ

బౌద్ధనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ డివిజన్ వారాసిగూడ పోచమ్మ దేవాలయ వీధిలో రెండున్నర సంవత్సరాల తర్వాత తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులను శనివారం జీహెచ్‌ఎంసీ ఏఈ లావణ్య పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తవ్విన రోడ్లకు ఇరువైపులా కొలతలను వేశారు. తవ్విన రోడ్డుతో వచ్చిన మట్టిని తొలగించాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఆరుమీటర్ల రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, రోడ్డును అక్రమించి నిర్మించిన ర్యాంపులను తొలగిస్తామని ఏఈ తెలిపారు.



సనత్‌నగర్‌లో శాంతి ర్యాలీలో నిర్వహిస్తున్న ముస్లింలు

వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని శుక్రవారం ప్రార్థనల అనంతరం సనత్‌నగర్‌లో ముస్లింలు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సలీంఖాన్ ఆధ్వర్యంలో పెద్ద మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ రోడ్డులోని కూబా మసీదు మీదుగా సనత్‌నగర్ ప్రధాన రహదారి, డీమార్ట్ మీదుగా బస్టాండ్ వరకు సాగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణలను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. నల్ల చట్టాలపై నిరసన వ్యక్తం చేశారు.

ఘనంగా శంకేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠ

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): శంకేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. అమీర్‌పేటలోని గురుగోవింద్ ప్లే గ్రౌండ్‌లో జైన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ హాజరయ్యారు. మన జీవన విధానంలో ఆధ్యాత్మికత ఎంతో అవసరమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సంఘం ప్రతినిధులకు సూచించారు. శంకేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జైన సంఘం సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అరుణ బహుగుణ

న్యాయం కోసం పోరాడాలి : విశ్రాంత డీజీపీ అరుణ

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ న్యాయం కోసం పోరాడాలని రిటైర్డ్ డీజీపీ అరుణ బహుగుణ అన్నారు. అనంత లా కాలేజీ ఆధ్వర్యంలో ఆనందోత్సవం కార్యక్రమాన్ని సనత్‌నగర్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. అందరూ న్యాయం కోసం పోరాడాలన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఎంవీ చంద్రమతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించనుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రవి అనంత తదితరులు పాల్గొన్నారు.

తీర్థక్షేత్ర ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మణిదీప్



మణిదీప్

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుందన్ బాగ్‌కు చెందిన మణిదీప్ నియమితులయ్యారు. శనివారం మెయిల్ ద్వారా నియామకపత్రాన్ని అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర అధ్యక్షుడు మహంతి నిత్య గోపాల్ దాస్ మహరాజ్ పంపించారు. అనంతరం కుందన్‌బాగ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మణిదీప్ మాట్లాడుతూ అయోధ్య రాముడికి సేవ చేయడం తనభాగ్యమన్నారు. జూన్ 1 నుంచి 10 వరకు జరిగే శ్రీరామ శోభాయాత్ర, పట్టాభిషేకం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు. అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సేవలు అందజేస్తోంది.

విలీనంపై సత్వర చర్యకు వికాస్ మంచ్ విజ్ఞప్తి

మారేడుపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ కంటోన్మెంట్ పౌర ప్రాంతాల ఎక్సిషన్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్‌ఎంసీ)లో విలీనంపై చర్యను కోరుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ వికాస్ మంచ్ రక్షణ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీరాధా మోహన్ సింగ్ జీకి తదుపరి లేఖ పంపింది.

ఈ మేరకు వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ శనివారం సెకండ్ లక్ష్మీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని సుమారు 4.5 లక్షల మంది నివాసితులు తగినంత మౌలిక సదుపాయాలు, బడ్జెట్, సేవలు లేకపోవడం వల్ల సవాళ్లను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీతో విలీనం వల్ల మెరుగైన మౌలిక సదుపాయాలు సేవలతో గణనీయమైన ప్రయోజనాలను తెస్తుందని కంటోన్మెంట్ వికాస్ మంచ్ విశ్వసిస్తుందని తెలిపారు.

ప్రస్తావన: ఈ నెలలో జరుగనున్న రక్షణ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని చర్చించాలని కోరుతున్నట్లు తెలిపారు. కంటోన్మెంట్‌ను జీహెచ్‌ఎంసీతో విలీనం చేయడంలో మీ నాయకత్వం దాని నివాసితులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ఒక ముఖ్యమైన అడుగు పడుతుందన్నారు.

తదుపరి చర్య: రక్షణ స్టాండింగ్ కమిటీలో భాగమైన 31 మంది పార్లమెంట్ సభ్యులందరికీ రిజిస్టర్ పోస్ట్ ద్వారా లెటర్లు పంపించినట్లు తెలిపారు.



ప్రకాశ్‌నగర్ ప్రధాన రహదారిలో చెట్టు కూలి రోడ్డుపై పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం

కూలిన చెట్టు.. ట్రాఫిక్‌కు అంతరాయం

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి పలుచోట్ల భారీ చెట్లు నేలకూలాయి. బేగంపేట ప్రధాన రహదారిలోని ప్రకాశ్‌నగర్ రోడ్డులో పెద్ద చెట్టు విరిగి రోడ్డుపై వాలిపోయింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు చెట్టును తొలగించక పోవడంతో రహదారిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



మర్యాదపూర్వక కలయిక

తెలంగాణ భవన్‌లో పార్టీ సమావేశం శనివారం జరుగగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ ఎలిగల మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

- బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి)



రైల్వే జనరల్ మేనేజర్ ఎ.కె. జైన్‌తో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

ఏఐఆర్ఆర్ఓఏ వెబ్‌సైట్ ఆవిష్కరణ

- రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్

చిలకలగూడ, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ద.మ.రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే ఆఫీసర్స్ అసోసిమేషన్ వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతు దేశవ్యాప్తంగా రిటైరయిన రైల్వే అధికారులకు ఈ వెబ్‌సైట్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ టీఎస్ మాలతీ, కన్వీనర్ సి.హెచ్. మోహన్, కోశాధికారి దామోదర ప్రసాద్, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. మహబుబ్ అలీ వందన సమర్పణ గావించారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

బౌద్ధనగర్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): హనుమకొండ ఎలత్కుర్తిలో 27న తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ పిలుపునిచ్చారు. వారాసిగూడలో శనివారం కార్పొరేటర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ డివిజన్ నుంచి అధికసంఖ్యలో తరలివెళుతున్నామని తెలిపారు.

మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

బేగంపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు లాజిస్టిక్‌కు చెందిన సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్, వేర్ హౌసింగ్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ అకాడమీ కో-ఆర్డినేటర్ దీప్తి శనివారం తెలిపారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో 18 నుంచి 35 ఏళ్ల వయసు గలవారు అర్హులు. ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, ఏదైనా గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు ఎర్రగడ్డ రైతుబజార్ ఎదురుగా ఉన్న టెక్ మహేంద్రా స్మార్ట్ అకాడమీ కార్యాలయం లేదా 7337332608 నంబర్‌లో సంప్రదించాలన్నారు.